# అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

మంగళవారం 28, జనవరి 2025 | సంపుటి :02 | సంచిక :301 | పేజీలు :05




## వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు

మండలంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి జాతర ఆదాయం రూ.1,10,36,563 నమోదైంది. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ డి .అనిల్ కుమార్ పర్యవేక్షణలో మంగళవారం హుండీలను తెరచి లెక్కింపు ప్రారంభించారు.

- అక్షర దర్బార్ భీమదేవరపల్లి

05

## ఏసీబీ వలలో ఎస్సై, కానిస్టేబుల్

- పీడీఎస్ కేసు తప్పించేందుకు రూ. 3 లక్షలు డిమాండ్
- రూ. లక్ష తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత
- ఎస్సై సురేష్, కానిస్టేబుల్ నాగరాజుపై కేసు
- సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పీఎస్‌లో ఘటన

05

## 130 క్వార్టర్లు అద్దెకు!

- భూపాలపల్లి ఏరియాలో సింగరేణి క్వార్టర్లు అద్దెకివ్వటంపై తనిఖీలు
- వెలుగులోకి వస్తున్న వాస్తవాలతో అధికారుల ఆశ్చర్యం
- అద్దెకుంటున్న వారిలో 95 మంది సింగరేణి ఉద్యోగులు, 35 మంది సింగరేణియేతరులు
- అద్దెకిచ్చిన ఉద్యోగులకు నోటీసులు ఇవ్వనున్న యాజమాన్యం
- అనంతరం అద్దెకిచ్చిన ఉద్యోగులకు నెలకు రూ.1500 చొప్పున పీనల్ రెంట్ కట్ చేయనున్న యాజమాన్యం
- 'అక్షరదర్బార్' ఎఫెక్ట్

03

అక్షర దర్బార్ ఎఫెక్ట్

## వన్యప్రాణులను దత్తత తీసుకున్న మంత్రి సురేఖ

05

- రూ. 50 వేల చొప్పున నాలుగింటికి రూ. 2 లక్షలు చెల్లింపు
- కాకతీయ జూపార్క్‌లో సంరక్షణ బాధ్యతలు



క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లింపు చేస్తున్న మంత్రి సురేఖ



రైస్ మిల్లర్లు కొందరు బరి తెగిస్తున్నారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కోసం ప్రభుత్వం తమకు కేటాయించిన ధాన్యాన్ని దారి మళ్లిస్తున్నారు. మిల్లింగ్ చేసి పౌరసరఫరాల సంస్థకు సీఎంఆర్ డెలివరీ చేయకుండా దర్జాగా మార్కెట్ కు తరలించి అమ్ముతున్నారు. తద్వారా సమకూరుతున్న సర్కార్ ధాన్యం డబ్బును తమ సొంత అవసరాలకు వినియోగిస్తున్నారు. లాభార్జన కోసం వ్యాపారంలో పెట్టుబడులు పెడుతున్నారు. రేగొండ మండలం బాగిర్తిపేట గ్రామంలోని దుర్గాభవాని రైస్ మిల్లు యజమాని ఇదే పని చేసినట్లు తెలుస్తుంది. తాను మార్కెట్ కు తరలించి అమ్మిన సుమారు రూ.3.91 కోట్ల సర్కారు ధాన్యం డబ్బుతో ఏకంగా ఒక రైస్ మిల్లు నిర్మాణం చేపట్టినట్టు తెలిసింది. ఎక్కడో కాదు బాగిర్థిపేట వద్దే సొంత జాగాలో తన కుటుంబ సభ్యుల పేర ఈ రెండో రైస్ మిల్లు నిర్మాణం చేపట్టి పనులను కంప్లీట్ చేసే ఏర్పాట్లలో ఉన్నట్లు సమాచారం. కస్టోడియన్ గా ఉండాల్సిన పౌరసరఫరాల శాఖ అడ్డుకోపోవటంతో దుర్గాభవాని రైస్ మిల్లు ఓనర్ రూ.కోట్ల ప్రభుత్వ ధాన్యం మార్కెట్ లో విక్రయించగా వచ్చిన డబ్బుతో ఓ రైస్ మిల్లు నిర్మాణం చేపట్టడం విశేషం. ఈ దుర్గాభవాని రైస్ మిల్లుకు ప్రభుత్వం కేటాయించిన ధాన్యం మార్కెట్ కి చేరిందనే విషయం టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడితో బయటపడటం గమనార్హం. - అక్షరదర్బార్, భూపాలపల్లి

- బాగిర్థిపేట దుర్గాభవాని రైస్ మిల్లు ఓనర్ రూ.3.91 కోట్ల ధాన్యం అమ్మకం
- ఈ డబ్బుతో బాగిర్థిపేట వద్దే మరో రైస్ మిల్లు నిర్మాణం
- ప్రభుత్వ ధాన్యం మార్కెట్ కు తరలిపోవడంపై పౌరసరఫరాల శాఖ ప్రేక్షక పాత్ర
- టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడితో బయటపడిన వ్యవహారం
- రూ.3.91 కోట్ల ధాన్యం అమ్మకం బాధ్యులపై చర్యలు నిల్
- భూపాలపల్లి జిల్లాలో చర్చనీయమైన అధికారుల పనితీరు

02



సర్కార్ ధాన్యాన్ని అమ్మగా వచ్చిన డబ్బుతో రైస్ మిల్లర్ల పెట్టుబడులు

# బరితెగింపు

## త్వరలో కార్యరూపం

### బస్ స్టేషన్ కల నెరవేరబోతోంది

- కాజీపేటలో డిగ్రీ కళాశాల, దవాఖాన ఏర్పాటు చేస్తాం..
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- రైల్వే స్టేషన్ సమీపంలో స్థల పరిశీలన
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మంగళవారం
28.01.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# బరితెగింపు!

## -సర్కార్ ధాన్యాన్ని అమ్మగా వచ్చిన డబ్బుతో రైస్ మిల్లర్ల పెట్టుబడులు-

- బాగిర్థిపేట దుర్గాభవాని రైస్ మిల్లు ఓనర్ రూ.3.91 కోట్ల ధాన్యం అమ్మకం
- ఈ డబ్బుతో బాగిర్థిపేట వద్దే మరో రైస్ మిల్లు నిర్మాణం
- ప్రభుత్వ ధాన్యం మార్కెట్ కు తరలిపోవడంపై పౌరసరఫరాల శాఖ ప్రేక్షక పాత్ర
- టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడితో బయటపడిన వ్యవహారం
- రూ.3.91 కోట్ల ధాన్యం అమ్మకం బాధ్యులపై చర్యలు నిల్
- భూపాలపల్లి జిల్లాలో చర్చనీయమైన అధికారుల పనితీరు

అక్షరదర్బార్, భూపాలపల్లి : రైస్ మిల్లర్లు కొందరు బరి తెగిస్తున్నారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కోసం ప్రభుత్వం తమకు కేటాయించిన ధాన్యాన్ని దారి మళ్లిస్తున్నారు. మిల్లింగ్ చేసి పౌరసరఫరాల సంస్థకు సీఎంఆర్ డెలివరీ చేయకుండా దర్జాగా మార్కెట్ కు తరలించి అమ్ముతున్నారు. తద్వారా సమకూరుతున్న సర్కార్ ధాన్యం డబ్బును తమ సొంత అవసరాలకు వినియోగిస్తున్నారు. లాభార్జన కోసం వ్యాపారంలో పెట్టుబడులు పెడుతున్నారు. రేగొండ మండలం బాగిర్తిపేట గ్రామంలోని దుర్గాభవాని రైస్ మిల్లు యజమాని ఇదే పని చేసినట్లు తెలుస్తుంది. తాను మార్కెట్ కు తరలించి అమ్మిన సుమారు రూ.3.91 కోట్ల సర్కారు ధాన్యం డబ్బుతో ఏకంగా ఒక రైస్ మిల్లు నిర్మాణం చేపట్టినట్టు తెలిసింది. ఎక్కడో కాదు బాగిర్థిపేట వద్దే సొంత జాగాలో తన కుటుంబ సభ్యుల పేర ఈ రెండో రైస్ మిల్లు నిర్మాణం చేపట్టి పనులను కంప్లీట్ చేసే ఏర్పాట్లలో ఉన్నట్లు సమాచారం. కస్టోడియన్ గా ఉండాల్సిన పౌరసరఫరాల శాఖ అడ్డుకోపోవటంతో దుర్గాభవాని రైస్ మిల్లు ఓనర్ రూ.కోట్ల ప్రభుత్వ ధాన్యం మార్కెట్ లో విక్రయించగా వచ్చిన డబ్బుతో ఓ రైస్ మిల్లు నిర్మాణం చేపట్టడం విశేషం. ఈ దుర్గాభవాని రైస్ మిల్లుకు ప్రభుత్వం కేటాయించిన ధాన్యం మార్కెట్ కి చేరిందనే విషయం టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడితో బయటపడటం గమనార్హం.

### - 1793 టన్నుల ధాన్యం అమ్మకం

బాగిర్తిపేటలోని దుర్గాభవాని రైస్ మిల్లుకు గత ఏడాది ప్రభుత్వం 2480 టన్నుల ఖరీఫ్ ధాన్యాన్ని కేటాయించింది. దీన్ని మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి సిఎంఆర్ డెలివరీ చేయాల్సి ఉండగా ఈ మిల్లు యజమాని తనకు సర్కారు ఇచ్చిన గత సంవత్సరం ఖరీఫ్ ధాన్యాన్ని ప్లాన్ ప్రకారం మార్కెట్ కు తరలించి అమ్మినట్లు తెలుస్తుంది. ప్రభుత్వం కేటాయించిన 2480 టన్నుల ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి డెలివరీ చేయాల్సి ఉన్న 57 ఏసీకేల సీఎంఆర్ లో కేవలం 16 ఏసీకేలను మాత్రమే ఈ మిల్లు యజమాని డెలివరీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇంకా 41 ఏసీకేల సీఎంఆర్ దుర్గాభవాని రైస్ మిల్లు యజమాని ప్రభుత్వానికి డెలివరీ చేయాల్సి ఉంది. అయితే ఈ మిల్లు యజమాని తనకు సర్కారు ఇచ్చిన ధాన్యాన్ని అమ్మి సొమ్ము చేసుకోవడం వల్ల మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి సీఎంఆర్ డెలివరీ చేయలేదని స్పష్టం అవుతుంది. 20 రోజుల క్రితం అనూహ్యంగా టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి జరగడంతో ఈ రైస్ మిల్లులో నిల్వ ఉండాల్సిన 41 ఏసీకేలకు సంబంధించిన గత సంవత్సరం ఖరీఫ్ ధాన్యం నిల్వల్లో 1793 టన్నుల ధాన్యం లేదని బయటపడినట్లు సమాచారం. అంటే రెండు మూడు టన్నుల ధాన్యం మాత్రమే ఉన్నట్లు తెలుస్తుంది. 1793 టన్నుల ధాన్యం దుర్గాభవాని రైస్ మిల్లులో లేదని విచారణలో తెలినట్లు పౌరసరఫరాల సంస్థ భూపాలపల్లి జిల్లా మేనేజర్ 'అక్షరదర్బార్' కు చెప్పారు.

### - ధాన్యం డబ్బుతో రైస్ మిల్లు

దుర్గాభవాని రైస్ మిల్లు యజమాని అమ్మిన 1793 టన్నుల ప్రభుత్వ ధాన్యం విలువ ప్రభుత్వ ధర ప్రకారం సుమారు రూ.3.91 కోట్లకు పైగా ఉంటుంది. గత సంవత్సరం ఖరీఫ్ ధాన్యం ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు కామన్ రకం రూ.2183, గ్రేడ్ ఏ రకం రూ.2203. ఇందులో రూ.2183 లెక్క వేసినా 1793 టన్నుల ధాన్యం విలువ రూ.3.91 కోట్లు దాటుతుంది. ఈ డబ్బుతో దుర్గాభవాని రైస్ మిల్లు యజమాని బాగిర్థిపేట వద్ద ఉన్న తన సొంత భూమిలో మరో రైస్ మిల్లు నిర్మాణం చేపట్టినట్లు తెలిసింది. ఈ రైస్ మిల్లును సాధ్యమైనంత త్వరలో ఓపెన్ చేసే ఏర్పాట్లలో ఆయన ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ ధాన్యాన్ని అమ్మగా సమకూరిన డబ్బుతో దుర్గాభవాని రైస్ మిల్లు ఓనర్ ఎంచక్కా తన కుటుంబ సభ్యుల పేర మరో రైస్ మిల్లు నిర్మాణం చేపట్టడం హాట్ టాపిక్ గా మారింది. ప్రభుత్వం దుర్గాభవాని రైస్ మిల్ రైస్ మిల్లుకు కేటాయించిన 1793 టన్నుల ధాన్యం మార్కెట్ కు తరలిపోతుంటే, మిల్లు ఓనరు దఫలవారీగా విక్రయిస్తుంటే, మిల్లులో ప్రభుత్వ ధాన్యం కనపడకుంటే పౌరసరఫరాల శాఖ అధికారులు ఏం చేశారు? ఈ వ్యవహారం వెనుక నడిచిన తతంగం ఏమిటి అనేది ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశమైంది. దుర్గాభవాని రైస్ మిల్లరే కాదు మరికొందరు రైస్ మిల్లర్లు కూడా సర్కార్ ఇచ్చిన ధాన్యాన్ని అమ్మి వ్యాపారాల్లో పెట్టుబడులను పెట్టినట్లు సమాచారం.

**రేపటి సంచికలో మరికొన్ని వివరాలు.**



## మాదిగలకు దక్కిన గౌరవం

అక్షర దర్బార్ భీమదేవరపల్లి : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారం ప్రకటించడం పట్ల మాదిగ జాతికి దక్కిన గౌరవమని ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘ నాయకులు అన్నారు. మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ కూడలిలో భానాసంచాకాల్చి మిఠాయిలు పంపిపెట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదుగుల కొమురయ్య రాజు,ఎజ్రా, అశోక్ వీరస్వామి బిక్షపతి సురేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సోద పరామర్శ.

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు సాల్మన్ తల్లి గారు కీ,,శే,, బొచ్చు కొమురమ్మ మున్సిపల్ సఫాయి సిబ్బంది (రిటైర్డ్) ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన సోదా రామకృష్ణ. ఈ కార్యక్రమంలో పరకాల కుంకుమేశ్వర గుడి మాజీ చైర్మన్ చందుపట్ల నరసింహారెడ్డి, బొచ్చు శ్రీనివాస్, రెండ్ల సంపత్, రవి పాల్గొన్నారు.

## మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా మహేష్

అక్షర దర్బార్,తొర్రూరు : జాతీయ మాల మహానాడు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా తొర్రూరు మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన చిట్టిమళ్ళ మహేష్ ను, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కేసముద్రం మండల కేంద్రానికి చెందిన బెజ్జం ప్రేమ్ కుమార్ లను ఇటీవల జరిగిన జిల్లా విస్తృత సమావేశంలో ప్రకటించారు. కాగా, తన నియామకానికి కృషి చేసిన జాతీయ అధ్యక్షుడు దయాకర్, రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, జాతీయ కార్యదర్శి భాస్కర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## వజ్రము-2244 మిర్చి పంట క్షేత్ర ప్రదర్శన

అక్షర దర్బార్, పరకాల : పరకాల విలీన గ్రామమైన రాజుపేటకు చెందిన గువ్వ సురేష్ అనే రైతు వజ్రము-2244 మిర్చి పంటను సాగు చేయగా మేనేజర్ అమ్మిరెడ్డి ఆధ్వర్యంలో రాజీపేట, సీతారాంపురం, వెల్లం పెల్లి, పోచారం, చౌటుపర్తి, నడికూడ, శనిగరం, నర్సక్కపల్లి, గొల్లపల్లి, నార్లపూర్, మొత్తం 32 గ్రామాల రైతులు పాల్గొని క్షేత్ర ప్రదర్శనకు వచ్చి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విమల్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ మణికంఠ ట్రేడర్స్ యజమాని శ్రీరామ్ రవీందర్, కంపెనీ ఎండిఓ విక్రమ్, కొడారి రాజు పాల్గొన్నారు.




## కౌన్సిలర్లకు సన్మానం

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ కౌన్సిలర్ల పదవి కాలం ముగిసిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల అందరికి స్థానిక వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క చిరంజీవి సన్మానం చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్లు దామేర మొగిలి, అడప రాము, పాలకుర్తి గోపి, బండి రమాదేవి సారంగపాణి, శనగరపు రజిని నవీన్, గొర్రె స్రవంతి రాజు, కోఆప్షన్ సభ్యులు ఫాతిమా హమీద్, షబ్బీర్ అలీ, పాడి భగవాన్ రెడ్డి దంపతులు, పాల్గొన్నారు.

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ

- స్వస్థలం మహబూబ్ నగర్ జిల్లా అమరచింత
- ప్రస్తుతం కేవీపీఎస్ అధ్యక్షుడిగా బాధ్యతలు



అక్షరదర్బార్, సంగారెడ్డి: సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా జాన్‌వెస్లీ ఎన్నికయ్యారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నాలుగు రోజులుగా జరిగిన సీపీఎం మహాసభల్లో జాన్‌వెస్లీని పార్టీ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అమర చింత ప్రాంతానికి చెందిన జాన్‌వెస్లీ.. (ప్రస్తుతం వనపర్తి జిల్లా) భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అధ్యక్షుడిగా పని చేశారు. కాగా సీపీఎం రాష్ట్ర చరిత్రలో తొలిసారి ఒక దళితుడ్ని రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోవడం గమనార్హం. ప్రస్తుతం తెలంగాణ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అధ్యక్షుడిగా జాన్ వెస్లీ పని చేస్తున్నారు. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా తమ్మినేని వీరభద్రం నియమితులయ్యారు. తర్వాత జరిగిన రెండు మహాసభల్లోనూ ఆయన తిరిగి ఎన్నికయ్యారు. తాజాగా సంగారెడ్డిలో జరిగిన సీపీఎం మూడో మహాసభలో జాన్ వెస్లీని మహాసభలకు హాజరైన ప్రతినిధులు ఎన్నుకున్నారు.



# 130 క్వార్టర్లు కిరాయికి..

- నిబంధనలకు విరుద్ధంగా క్వార్టర్లను అద్దెకిచ్చిన సింగరేణి ఉద్యోగులు
- కొనసాగుతున్న తనిఖీ ప్రక్రియ
- అద్దెకుంటున్న వారిలో 35 మంది సింగరేణియేతరులు
- ఉద్యోగులకు నోటీసులు ఇవ్వనున్న యాజమాన్యం
- నెలకు రూ .1500 చొప్పున పీనల్ రెంట్ కట్
- 'అక్షర దర్బార్' ఎఫెక్ట్

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : తీగ లాగితే డొంక కదిలిన చందంగా నిబంధనలకు విరుద్ధంగా సింగరేణి సంస్థ కేటాయించిన క్వార్టర్లను అద్దెకిస్తున్న ఉద్యోగుల డొంక కదులుతుంది. సింగరేణి ఉద్యోగులు తమకు కేటాయించిన క్వార్టర్లను ఇతరులకు అద్దెకిచ్చిన విషయాన్ని వెలుగులోకి తేవడంతో పాటు, బదిలీ అయిన కార్మికులు సైతం క్వార్టర్లను ఖాళీ చేయకుండా అద్దెకు ఇచ్చిన విషయమై "వదల బొమ్మాళీ వదలా"శీర్షికతో అక్షర దర్బార్ పత్రికలో కథనం వెలువడిన విషయం విధితమే. ఇందుకు స్పందించిన భూపాలపల్లి ఏరియా ఉన్నత అధికారులు భూపాలపల్లి ఏరియాలో అసలు ఎంతమంది సింగరేణి ఉద్యోగులు తమకు కేటాయించిన క్వార్టర్లను అద్దెకు ఇచ్చారు అనే విషయమై తనిఖీలు చేపిస్తున్నారు. మంగళవారం నాటికి భూపాలపల్లి ఏరియాలో 130 మంది సింగరేణి ఉద్యోగులు తమకు సంస్థ కేటాయించిన సింగరేణి క్వార్టర్లను అద్దెకు ఇచ్చినట్లు సింగరేణి యాజమాన్యం తనిఖీల్లో గుర్తించింది. ఈ అద్దెకు ఇచ్చిన వాటిలో 95 క్వార్టర్లలో తమకు క్వార్టర్ రాని సింగరేణి ఉద్యోగులు అద్దెకు ఉంటున్నారు.మరో 35 క్వార్టర్లలో సింగరేణియేతరులు కిరాయికి ఉంటున్నట్లు సింగరేణి యాజమాన్యం గుర్తించింది. సంస్థ నిబంధనలకు విరుద్ధంగా తమకు కేటాయించిన సంస్థ క్వార్టర్లలో సదరు సంస్థ ఉద్యోగి కుటుంబ సభ్యులే ఉండాలి తప్ప ఎవరికి అద్దెకి ఇవ్వరాదు. తోటి కార్మికులకు సైతం కూడా అద్దెకు ఇవ్వవద్దని సంస్థ నిబంధనలో ఉంది.

### 250 క్వార్టర్లు తనిఖీ చేస్తే 130 అద్దెకు

భూపాలపల్లి ఏరియాలో సింగరేణి సంస్థ 4010 క్వార్టర్స్, 570 బ్యారెక్స్ ను నిర్మించింది. వీటన్నిటిని సింగరేణి ఉద్యోగులకు కేటాయించింది. వీటిలో ఇప్పటివరకు 250 క్వార్టర్స్ ను తనిఖీ చేయగా 130 క్వార్టర్స్ ను సింగరేణి ఉద్యోగులు అద్దెకిచ్చారు. అంటే సగానికి పైగా ఉద్యోగులు తమ క్వార్టర్లను అద్దెకిచ్చినట్లు తేలడంతో సింగరేణి అధికారులు నెవ్వరపోయినట్లు సమాచారం. దీంతో విషయాన్ని సీరియస్ గా తీసుకొని తనిఖీని పకడ్బందీగా నిర్వహిస్తున్నారు.

### 130 మంది ఉద్యోగులకు నోటీసులు

సంస్థ నిబంధనలకు విరుద్ధంగా తమకు కేటాయించిన సింగరేణి క్వార్టర్లను ఇతరులకు కిరాయికి ఇచ్చినందుకు గాను నెలకు ఒక్కంటికి రూ. 1500 చొప్పున పీనల్ రెంట్ కోత విధించడానికి ముందుగా అద్దెకిచ్చిన సదరు ఉద్యోగులకు యాజమాన్యం నోటీసులు ఇవ్వనుంది.

### కొందరు నాయకుల సన్నాయి నొక్కులు

గెలిచిన కార్మిక సంఘాలలోని కొందరు నేతలు సింగరేణి అధికారుల వద్ద సన్నాయి నొక్కులు నొక్కుతున్నట్లు సమాచారం. సింగరేణి ఉద్యోగులు అద్దెకు ఉంటే తప్పేమిటి అని సదరు కొందరు నాయకులు అధికారులతో వాదిస్తున్నట్లు సమాచారం. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులకు హామీ ఇచ్చిన హామీలను పట్టించుకోకుండా ఇటువంటి వాటిలో తల దూరుస్తున్న కొందరు నేతల తీరును క్వార్టర్ రాని పలువురు కార్మికులు జీర్ణించుకోలేకపోతున్నారు

### గెలిచింది మీరే నిబంధనను మార్చండి

ప్రస్తుత సంస్థ నిబంధనలకు విరుద్ధంగా అద్దెకిస్తున్న క్వార్టర్లలో సింగరేణి కార్మికులు అద్దెకు ఉంటే తప్పేమిటి అని కొందరు గెలిచిన కార్మిక సంఘాల నాయకులు అధికారులతో వాదిస్తున్నట్లు సమాచారం. వారికి చెప్తున్నది ఒకటే . గెలిచింది మీరే కదా సంస్థ నిబంధనలను మార్చవచ్చు కదా . సంస్థ నిబంధనలు మార్చకుండా అధికారులపై ఒత్తిడి తీసుకురావడం ఏమిటో ఆ నాయకులకే తెలియాలి క్వార్టర్లను అద్దెకిస్తున్న ఉద్యోగులు సంస్థ ఇస్తున్న హెచ్ ఆర్ ఏను ఏంచక్కగా తీసుకొని క్వార్టర్లను వదిలి పెడితే ప్రస్తుతం అద్దెకు ఉంటున్న కార్మికులకే ఆ క్వార్టర్లను సింగరేణి సంస్థ సీనియార్టీ ప్రతిపాదికన కేటాయించే అవకాశం ఉంటుంది కదా ! కార్మిక సంఘాల నేతలు కొందరు సంస్థ నిబంధనలకు విరుద్ధంగా అద్దెకిస్తున్న ఉద్యోగులకు వంత పాడటంలో అంతర్యం ఏమిటని క్వార్టర్లు రాని కార్మికులు పలువురు ప్రశ్నిస్తున్నారు.

### సింగరేణియేతరులతో భద్రత ఉంటుందా?

తమ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు కేటాయించిన క్వార్టర్లను కొందరు ఉద్యోగులు సింగరేణియేతరులకు అద్దెకు ఇచ్చారు ఇలా అయితే భద్రత ఉంటుందా అనే అనుమానాలు కార్మిక వర్గంలో వ్యక్తం అవుతున్నాయి. సింగరేణియేతరులకు అద్దెకిస్తే ఆ క్వార్టర్ల సముదాయానికి ఎవరు వస్తున్నారు ,? ఎవరు పోతున్నారు ?? తెలియని పరిస్థితి నెలకొంటుంది. దొంగతనాలకు పాల్పడే దొంగలు కూడా సింగరేణి క్వార్టర్లలోనే అద్దెకు ఉండే అవకాశాన్ని కొట్టి పారేయలేమని పలువురు సింగరేణి కార్మికులే చెప్తున్నారు.

### గతంలో పలు దొంగతనాలు

గతంలో భూపాలపల్లి క్వార్టర్ల సముదాయాల్లో దొంగతనాలు జరిగి సింగరేణి సంస్థ ఉద్యోగులకు చెందిన విలువైన సొత్తు డబ్బు, బంగారు, వెండి ఆభరణాలు దొంగలు ఎత్తుకెళ్లిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

### 130 మంది ఉద్యోగులకు నోటీసులు ఇస్తాం

**భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి మారుతి**

సంస్థ నిబంధనలకు విరుద్ధంగా తమకు కేటాయించిన సంస్థ క్వార్టర్లను అద్దెకిచ్చిన ఉద్యోగులకు నోటీసులు ఇస్తాం. ఇప్పటివరకు భూపాలపల్లి ఏరియాలో 130 మంది సింగరేణి ఉద్యోగులు తమకు కేటాయించిన సంస్థ క్వార్టర్లను అద్దెకు ఇచ్చినట్లు గుర్తించాం. వీరందరికీ నోటీసులు ఇచ్చి పీనల్ రెంట్ వేయడంతో పాటు సంస్థపరమైన చర్యలు తీసుకుంటాం. ఇంకా తనిఖీ పూర్తి కాలేదు. తనిఖీ ప్రక్రియ కొనసాగుతున్నది.

## కేసుల విచారణలో జాప్యం వహించొద్దు

- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశం అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పి నారాయణనాయక్, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

## బండి సంజయ్ వాఖ్యలను ఖండిస్తున్నాం

- వెంటనే క్షమాపణలు చెప్పాలి
- బీఎస్ఎస్, ఏబీఎస్ఎఫ్, ఏవైసీ నేతలు

అక్షర దర్బార్,శాయంపేట : కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రజా యుద్ధ నౌక గద్దరన్నపై చేసిన వాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, ఏబీఎస్ఎఫ్, ఏవైసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మొగ్గం సుమన్ మాట్లాడుతూ గద్దర్ అంటేనే ప్రతి పేదవాడి గుండె చప్పుడు అని, సమాజంలో అణచివేతకు గురైన వారి గుండెలో చిరస్థాయిగా నిలుస్తాడని అన్నారు. నిస్వార్ధంగా బ్రతుకుతూ సమ సమాజ స్థాపన కోసం గద్దరన్న ఎంతో కృషి చేశాడని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య (ఏబిఎస్ ఎఫ్) హనుమకొండ జిల్లా నాయకులు నాలికే ప్రతాప్, బహుజన నాయకులు బోల్లెపెల్లి ప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొంగర విజయ ప్రకాష్, కార్యదర్శి నాలిక శ్రీకాంత్, నరేష్, మొగ్గం రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మొగ్గం సుమన్

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి



అక్షర దర్బార్ భీమదేవరపల్లి : మండలం లోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో మంగళవారం విషాద సంఘటన చోటుచేసుకుంది. తాటి చెట్టు నుంచి కింద పడి ఓ గీతకార్మికుడు మృతిచెందాడు.గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. ఇదే గ్రామానికి చెందిన కొక్కిసరాజు(37) రోజువారిగా తాడి చెట్టు ఎక్కి కల్లు తీసే క్రమంలో చెట్టు పైన పాము కనపడదంతో భయాందోళనలకు గురై మోకు జారి కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి కొడుకు, కూతురు ఉన్నారు.బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా బంధువులు ప్రభుత్వాన్ని కోరారు.

## పెద్ది చిల్లర రాజకీయాలు మానుకో

- పదేళ్ల పాలనలో ఎన్ని ఇండ్లు కట్టించావు
- పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకొని గత బిఆర్ఎస్ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నర్సంపేట నియోజకవర్గంలో పేదలకు ప్రజలకు ఎన్ని ఇండ్లు కట్టించావో ప్రజాక్షేత్రంలో చెప్పాలని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ డిమాండ్ చేశారు. మంగళవారం నర్సంపేట పట్టణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఇండ్ల నిర్మాణాలకు పట్టాలు అందించి ఇండ్లు లేని పేద ప్రజలకు మేలు చేస్తున్నామన్నారు, గతంలో నువ్వు ఇచ్చిన హామీలు ఎంత వరకు నెరవేర్చావో చెప్పాలన్నారు. ఇచ్చిన హామీలు మర్చిపోయి తుపాకి రాముడి మాటలు మాట్లాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



మంగళవారం
28.01.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



## విలాసాగర్‌లో మళ్లీ మొదలైన

# ఇసుక దందా!

- గృహనిర్మాణాల కోసమని పక్కదారి పట్టిస్తున్న తీరు
- డంపులు చేస్తూ తరలిస్తున్న వైనం
- అడుగంటి పోతున్న భూగర్భజలాలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

అక్షర దర్బార్,కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని విలాసాగర్లో ఇసుక దందా మళ్లీ మొదలైంది.పర్మిషన్ల పేరుతో వందలాది ట్రాక్టర్లు మానేరు వాగును గుల్ల చేస్తూ ప్రకృతిని కొల్లగొ డుతున్నారు.రాత్రింబవళ్లు అనే తేడాలేకుండా అడ్డదా రుల్లో అడ్డదిడ్డంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు.ఇదేంటని ప్రశ్నించే వారే లేక పోవడంతో రయ్..రయ్ మంటూ దూసుకెళ్తున్నారు.మానేరు నదిలో వందల ట్రాక్టర్లు ఇష్టారీతిగా నడుస్తుండగా అధికారులు చోద్యం చూస్తు న్నారని పలువురు ఆరోపిస్తున్నారు.మానేరువాగును ఎప్పుడూ చూసిన ఇసుక జాతరను తలపిస్తుందని అందుకు అధికారుల అండదండలే ప్రధాన కారణమని సమీప గ్రామాల ప్రజలు తమ వాదనలను వినిపిస్తు న్నారు. కాగా డోజర్ల తో ఇసుకను ఇష్టమొచ్చినట్లు లోతుగా తవ్వుతుండగా భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందని, అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్టవేయాలని పలువురు కోరుతున్నారు.

### కాంట్రాక్టర్ ఇసుకావతారం

కాటారం మండలంలో గూడూరు వైపు రోడ్డు పనులు చేస్తున్న ఓ కాంట్రాక్టర్ ఇసుకాసురుడి అవతారమె త్తాడు.రోడ్డు పనుల్లో ఇసుకను నిబంధనలు ప్రకారం ఉపయోగిస్తే ఎక్కువ డబ్బులవుతాయని భావించి ఇసుకను దొడ్డిదారిలో తెచ్చుకుంటున్నాడు.రెవెన్యూ ,మైనింగ్ శాఖల నుండి ఎలాంటి అనుమతులు తీసుకో కుండా దర్జాగా తన రోడ్డు పనుల కోసమై పెద్ద మొత్తంలో డంపులు ఏర్పాటుచేసుకున్నాడు.ఇప్పటివ రకు సుమారు 60 ట్రాక్టర్ల మేర ఇసుక డంపులను ఏర్పాటుచేసుకోగా మరో 50 ట్రాక్టర్ల ఇసుకను డంప్ చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా సమాచారం. ఎవరైన స్థానిక ప్రజలు నిబంధనలని గుర్తుచేసినట్లయితే తన అండదండలను ఉపయోగించు కుని వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లుగా సమాచారం.అంతేకాకుండా ఈ కాంట్రాక్టర్ కాటారం మండలంలో మరో పెద్ద మొత్తంలో రోడ్డు కాంట్రాక్టును చేజిక్కించుకోగా ఆ పనుల్లో అనుమతులు లేకుండా మట్టిని లారీల్లో తీసుకొచ్చి రోడ్డు పనులు చేసినట్లుగా వినికిడి.అందుకు సంబంధిత ఓ అధికారి తెల్లకాగి తంపై పర్మిషన్లు ఇవ్వాలని ఎమ్మార్వోకు వినతి పత్రం ఇవ్వగా అందుకనుగుణంగానే మట్టి దందా జరగడం గమనార్హం.

### ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు

కాటారం తహసీల్దార్ నాగరాజు

విలాసాగర్ ప్రాంతంలోని మానేరు వాగు నుండి ఇసుకను తీసుకెళ్లడానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు.కాంట్రాక్టు పనులకు సైతం నానుండి ఎలాంటి అనుమతులు తీసుకోలేదు.అక్రమార్గంలో ఇసుకను తరలిస్తున్న విషయం ఇంకా నాదృష్టికి చేరలేదు.గత కొన్ని రోజులుగా గ్రామ సభలు, సంక్షేమ పథకాల విషయంలో బిజీగా ఉన్నాం. ఇకనుండి అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక దృష్టిపెట్టి చర్యలు తీసుకుంటాం.

### గృహనిర్మాణాల కోసమని పక్కదారి

**కాటారం మండలంలో గృహనిర్మాణాల కోసమని నమ్మించి కేవలం ఓ శాఖ కు చెందిన అధికారులతో పర్మిషన్లు తీసుకున్న కొందరు ఇసుక ట్రాక్టర్ల ఓనర్లు అక్రమ రవాణాకు తెరలేపారు. గృహనిర్మాణదారుల కు తక్కువ రేటుతో ఇసుకను విక్రయిస్తామన్న ఆంక్షలతో ఇసుక పర్మిషన్లు తీసుకున్న కొందరు ట్రాక్టర్ ఓనర్లు అందుకు విరుద్ధం గా సంపాదిస్తూ ముందుకుసాగుతు న్నారు. గృహనిర్మాణాలకైతే ఒక్కో ట్రాక్టర్ చొప్పున ఇసుకను అమ్ముకోవాల్సి వస్తుందని అదే కాంట్రాక్టు పనుల్లో ఇసుకను పోస్తే సొమ్ము చేసుకోవచ్చని ఆ దిశగా దందా షురూ చేశారు. అంతేకాకుండా రహస్య ప్రాంతాల్లో డంపులను ఏర్పాటుచేసుకుని వరంగల్,హైదరాబాద్ లాంటి పట్టణాలకు లారీల్లో తరలిస్తూ క్యాష్ చేసుకుంటు న్నారు. ఇలా పర్మిషన్ల పేరుతో కొందరు వ్యక్తులు ఇసుకాసురుల అవతారమెత్తి చెలాయించుకుం టుండగా అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం మిన్నకుండిపోతున్న తీరు పట్ల విమర్శలు ఎదురవుతున్నాయి.**

## కేసముద్రం మున్సిపల్ కమిషనర్ గా ప్రసన్నరాణి

అక్షర దర్బార్/కేసముద్రం : కేసముద్రం మున్సిపల్ కమిషనర్‌గా ప్రసన్న రాణి మంగళవారం బాధ్యతలను స్వీకరిం చారు. వరంగల్ మున్సిపల్ ఉప కమిషనర్ గా పనిచేస్తున్న ప్రస న్నరాణికి కేసముద్రం మున్సిపల్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కేసముద్రం స్టేషన్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కమిషనర్‌గా ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌కు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు,డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,చిలువేరు సమ్మయ్య గౌడ్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



కమిషనర్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రసన్నరాణి

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఝాన్సీ రెడ్డి



అక్షర దర్బార్,తొర్రూరు : కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మంగళవారం తెలంగాణ రాష్ట్ర పరి శ్రమలు,ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఐటీ రంగంలో అవకాశాలను పెంపొందిం చడం,యువతకు ఉపాధి అవకాశా లను సృష్టించడం వంటి అంశాలపై చర్చించారు.

# కాంట్రాక్టర్లు చెప్పిందే వేదం..!

- మహదేవపూర్ క్వారీల్లో ఇసుక బాగోతం
- ఇష్టమొచ్చినట్లుగా క్వారీల నిర్వహణ
- అధికారు తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు
- మామూళ్ల మత్తు నుండి తేరుకోని వైనం
- అందరికీ సమానంగా షేర్లు అందజేత

అక్షర దర్బార్,కాటారం : జయశంకర్ భూపాలపల్లి మహ దేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల్లో బహిరంగ బాగోతం నడుస్తుంది.క్వారీలను దక్కించుకున్న క్వారీ కాంట్రాక్టర్లు ఎవరికి నచ్చినట్లుగా వారు ఇసుకను తరలించే స్తున్నారు.ఇసుకను తరలించడానికి ఓ విధి,విధానమంటూ ఉండగా అవేం ఇక్కడ చెల్లవంటూ బహిరంగంగానే వ్యవ హరిస్తున్నారు.రోజు వారిగా లక్షల్లో టార్గెట్లు పెట్టుకుంటూ అక్రమ దందాను దర్జాగా నడిపించుకున్నట్లుగా ఆరోపణలు గుప్పుమంటున్నాయి.అడ్డుచెప్పే సంబంధిత శాఖ అధికారు లను కాస్తా కాంట్రాక్టర్ల రోజు వారి వాటాల్లో భాగస్వాము లను చేస్తూ రాజ్యమేలుతున్నారు.ఇంతలా మహదేవపూర్ మండలంలో ఇసుక బాగోత తతంగం నడుస్తుండగా ఇక్కడంతా కాంట్రాక్టర్లు చెప్పిందే వేదమని, వారికి సమాన వాటాలుంటాయని ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు.

### కాంట్రాక్టర్లు చెప్పిందే వేదం

మహదేవపూర్ మండంలోని ఇసుక క్వారీల్లో కాంట్రాక్టర్లు చెప్పిందే వేదంగా నడుస్తున్నదని అంతటా చర్చించుకుంటు న్నారు.ప్రతీ రోజు ఎక్స్ ట్రా,లోడింగ్ ఛార్జ్ల పేరుతో పెద్ద ఎత్తున ఇసుక మాఫియా నడస్తున్నప్పటికినీ పట్టించుకునే వారే లేకపోవడంతో కాంట్రాక్టర్లు చెలరేగిపోతున్నట్లుగా తెలుస్తుంది. సమయ వేళలు లేకుండా వారికి ఇష్టమొచ్చి నప్పు డల్లా లారీలను లోడింగ్ చేపిస్తారని అందుకు టీజీఎండీ సీ అధికారులే ప్రధాన సాక్షాత్కారమని పలువురు చెబుతున్నారు.అంతేకాకుండా కొందరు కాంట్రాక్టర్లు ఎలాం టి వే బిల్లులు లేకుండా జీరో అవతారమెత్తి రాత్రుల్లో దందా చేస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. కొందరు కాం ట్రాక్టర్లు తమ క్వారీల్లో వారే ధర్మ కాంటాలను ఏర్పాటుచేసు కుని అధర్మంగా వ్యవహరిస్తున్నట్లుగా వినిపిస్తోంది. ఎవరై నా ఇదేంటని ప్రశ్నిస్తే పైనుండీ మాకు సంబంధాలున్నా యంటూ బెదిరిస్తూ పబ్బం గడుపుతున్నట్లుగా ఇక్కడి ప్రజలు వాపోతున్నారు.



### అధికారుల తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు

**కనీస నిబంధనలు పాటించకుండా నడుస్తున్న ఇసుక క్వారీలను అదుపులో పెట్టాల్సిన టీజీఎండీసీ అధికారులు మిన్నకుండిపోతున్న తీరుపై విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఆయా క్వారీల్లో ఎప్పటికప్పుడూ తనిఖీలు చేపడుతూ నిఘా పెట్టాల్సింది ఉండగా అందుకు విరుద్ధంగా టీజీఎండీసీ కానివ్వండి మేమున్నామంటూ అభయహస్తమిస్తున్నట్లుగా తెలుస్తోంది.అంతేకాకుండా ఎవరైనా ప్రశ్నిస్తే పాపం కాంట్రాక్టర్లకు ఇబ్బందులున్నాయంటూ టీజీఎండీసీనే వకాలత్ పుచ్చుకుంటూ సానుభూతి ప్రదర్శిస్తుందట.ఇంతలా షాడో ఇసుక కాంట్రాక్టర్ల మాదిరిగా వ్యవహరించడానికి గల కారణాలు సమానమైన వాటాలేననని పలువురు ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా మైనింగ్ శాఖ అధికారులు సైతం క్వారీల వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదనేది బహిరంగ సత్యమే.నిర్దేశించిన హద్దులని దాటి ఇసుక తవ్వకాలు జరుపుతున్న పట్టించుకోవట్లేదని పలువురు ఆరోపిస్తున్నారు.**

# సివిల్ పంచాయితీల్లో తలదూర్చొద్దు

- మిస్సింగ్ కేసులపై అలర్ట్ గా ఉండాలి
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- పోలీస్ అధికారులకు దిశానిర్దేశం



మాట్లాడుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హన్మకొండ: ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. నెలవారీ సమీక్షలో భాగంగా మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పెండింగ్ కేసులు, నేరస్తుల అరెస్టు, దర్యాప్తు, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్రేవ్ కేసులు, మహిళలపై, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి పోలీస్ స్టేషన్ వారిగా సమీక్షించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. గత ఏడాది సమన్వయంతో పనిచేసి కొద్ది వరకు నేరాలను నియంత్రించగలిగామని. ఇదే స్ఫూర్తితో గత అనుభవాలను దృష్టిలో వుంచుకొని మరింత మెరుగైన పనితీరు ప్రదర్శిద్దామన్నారు. బాధ్యతాయుతంగా పనిచేయాలని, నేరాల కట్టడి కోసం ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో పని చేయాలని ఆదేశించారు. మహిళలకు సంబంధించిన కేసుల పట్ల తక్షణమే స్పందించాలని, పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా వుండాలని, తప్పుడు కేసు నమోదు చేయవద్దని సూచించారు. సమావేశంలో డీసీపీలు షేక్ సలీమా, రవీందర్, ఏఎస్పీ చేతన్‌తోపాటు ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.


వన్యప్రాణుల కోసం డబ్బులు చెల్లిస్తున్న మంత్రి సురేఖ

# వన్యప్రాణులను దత్తత తీసుకున్న మంత్రి సురేఖ

- రూ. 50 వేల చొప్పున నాలుగింటికి రూ. 2 లక్షలు చెల్లించిన మంత్రి
- కాకతీయ జూపార్క్ లో సంరక్షణ బాధ్యతలు

అక్షరదర్బార్, హైదరాబాద్: అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హన్మకొండ కాకతీయ జులాజికల్ పార్క్‌లోని నీల్గాయ్, సాంబార్ డీర్, చౌసింగా, అడవి దున్నలను ఒక్కోటి చొప్పున దత్తత తీసుకున్నారు. ఈ మేరకు కాకతీయ జూపార్క్ అసిస్టెంట్ క్యురేటర్ మయూరి హన్మకొండ రాంనగర్ లోని మంత్రి కొండా సురేఖ నివాసానికి వచ్చి వన్యప్రాణుల దత్తత ప్రక్రియను పూర్తి చేశారు. సంవత్సర కాలానికి ఒక్కో వన్యప్రాణికి ఆహారం, సంరక్షణ కోసం రూ. 50 వేల చొప్పున మొత్తం నాలుగు వన్యప్రాణులకు కలిపి రూ. 2 లక్షలను మంత్రి సురేఖ ఆన్లైన్ లో చెల్లించారు. ఈసందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. జూలోని వన్యప్రాణులను దత్తత తీసుకోవడానికి పక్షి ప్రేమికులు, జంతు ప్రేమికులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సామర్థ్యాన్ని బట్టి పక్షులు, తాబేళ్ళు, పులుల వరకు మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరం చొప్పున దత్తత తీసుకుని, వాటి సంరక్షణ బాధ్యతలను చేపట్టవచ్చన్నారు. జంతు ప్రేమికులు అటవీ అధికారులను సంప్రదించి వన్యప్రాణుల దత్తతకు సంబంధించిన మార్గదర్శకాలను అనుసరించి, దత్తత తీసుకునే వెసులుబాటును అటవీశాఖ కల్పిస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. వన్యప్రాణుల దత్తత కోసం చేసిన చెల్లింపులకు ఆదాయ పన్ను మినహాయింపు, ఇతర ప్రయోజనాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని అటవీ అధికారులకు మంత్రి సురేఖ సూచించారు.

# ఏసీబీ వలలో ఎస్సై, కానిస్టేబుల్

- పీడీఎస్ కేసు తప్పించేందుకు రూ. 3 లక్షలు డిమాండ్
- రూ. లక్ష తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత
- ఎస్సై సురేష్, కానిస్టేబుల్ నాగరాజుపై కేసు
- సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పీఎస్‌లో ఘటన

అక్షరదర్బార్, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌లో ఏసీబీ దాడులు కలకలం రేపాయి. రూ. లక్ష నగదు తీసుకుంటూ ఎస్సై సురేష్, కానిస్టేబుల్ నాగరాజు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయారు. పీడీఎస్ అక్రమ వ్యాపారం కేసులో ఎస్సై సురేష్ డబ్బులు డిమాండ్ చేసినట్లు బాధితుడు ఆరోపించారు. కేసు నుంచి తప్పించాలంటే రూ. 3 లక్షలు ఇవ్వాలని ఎస్సై సురేష్ డిమాండ్ చేయడంతో రూ. 1 లక్ష ముప్పై వేలకు సెటిల్‌మెంట్ కుదిరింది. రెండు రోజుల కింద రూ. 30 వేలు ఇచ్చిన బాధితుడు .. తాజాగా మరో లక్ష రూపాయలు ఇస్తుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు. కాగా తన తమ్ముడిపై నమోదైన కేసులో కావాలనే ఎస్సై తననను ఇరికించాడని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

# వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు

అక్షర దర్బార్ భీమదేవరపల్లి : మండలంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి జాతర ఆదాయం రూ.1,10,36,563 నమోదైంది. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ డి .అనిల్ కుమార్ పర్యవేక్షణలో మంగళవారం హుండీలను తెరచి లెక్కింపు ప్రారంభించారు. సంక్రాంతి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని టెండర్లు ద్వారా 43,38000,టికెట్ల ద్వారా 30,71,341, హుండీ ఆదాయం 36,27,222, మిశ్రమ వెండి 1.90 గ్రాములు,మిశ్రమ బంగారం 8 గ్రాములు, 44 డాలర్లు వచ్చినట్లు ఆలయ ఈవో కిషన్ రావు వెల్లడించారు. గత సంవత్సరం గాను ఈ సంవత్సరం 16 లక్షలు అదనంగా ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కనకయ్య, సమ్మయ్య, రవీందర్ గౌడ్, ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు, శ్రీకాంత్, రమేష్, సందీప్, శివకుమార్, శరత్ చంద్ర, శ్రావణ్, రవీందర్, వినయ్ శర్మ, అనూష,శ్రీధర్ గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.


హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

# కొత్త పెన్షన్లను వెంటనే విడుదల చేయాలి

**ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న**

అక్షర దర్బార్, కేసముద్రం: వృద్ధప్య,వితంతు,వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం కేసముద్రం మండలం విలేజ్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఎంసీపీఐయు పార్టీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ... రాష్ట్రంలో అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ప్రభుత్వం కొత్త పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొల్లోజు రామ్మోనచారి, కందుకూరి రమేష్, జానీ, కిష్టయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




ఇందిరను సన్మానిస్తున్న తోటి ఉద్యోగులు

# ఉత్తమ అధికారికి సన్మానం

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అదనపు ప్రోగ్రాం అధికారిణిగా పని చేస్తున్న ఇందిర కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డ్ అందుకున్న సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీయస్ సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు శైలశ్రీ, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు వెంకట లక్ష్మణ్, సుమలత, రిజ్వానా , శ్రీనివాస్, దినేష్ అంజలి ప్రవీణ్ కుమార్, రమేష్, కిరణ్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్లు బాబు , కోమల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ ఖబర్దార్

- తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలి
- లేదంటే రాష్ట్రంలో తిరగనీయ్యం
- నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్


బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట అక్షర దర్బార్ : మొదటి మహిళా ప్రధాని ఇందిరమ్మ, తెలంగాణ ప్రజా యుద్ధనౌక గద్దర్ పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ డిమాండ్ చేశారు. మంగళవారం నర్సంపేట పట్టణ కేంద్రంలో వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ పటేల్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ.. అమిత్ షా చెప్పులు మోసే బండి సంజయ్ ఇందిరాగాంధీని, గద్దర్ ను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బండి సంజయ్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో బండి సంజయ్ ని రాష్ట్రంలో తిరగనీయమని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, వరంగల్ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పొదిల్ల నరేష్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫీక్, బొంత రంజిత్, ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలకందుల రాజు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, కిసరి అజయ్, ప్రధాన కార్యదర్శి పల్ల ప్రశాంత్ గౌడ్, నాయకులు కోరే రాజేష్, మైదం రాకేష్, మంద నరేష్, చిట్టి ప్రశాంత్, అల్లి అనిల్, గద్ద అఖిల్, మేడి రంజిత్, భూక్యా జీవన్, మంద విజయ్, కొత్తగట్టు ప్రశాంత్, జెట్టి శ్రావణ్, జెల్లే బాలకృష్ణ, సౌరవు సాంబరాజు,కోలగురి కర్ణాకర్, దేశి సాయి పటేల్, మచ్చకంటి మనోజ్ కుమార్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.